# హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనుల పరిశీలన...

**- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల జూలై 03 (వుదయం ప్రతినిధి): జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని బోర్నపల్లి ఇటిక్యాల గ్రామాలలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు 20 లక్షల రూపాయల తో నిర్మిస్తున్న హెల్త్ సబ్ సెంటర్ ల పనులు వేగవతంగా పూర్తి చేయాలి కోరారు గురువారం రాయికల్ మండల బోర్నపల్లి గ్రామంలోని 20 లక్షల వ్యయంతో చేపట్టుతున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు నెల రోజుల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు ఇటిక్యాల గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవఖాన సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి వేగ వంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు ఈపిఆర్ ఓ లక్ష్మణరావు రాయికల్ ఎమ్మార్వో నాగార్జున ఎంపీడీవో చిరంజీవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నూతన బోర్ కు శంకుస్థాపన...

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి జూలై 04 (వుదయం విలేఖరి): మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో భారత రాష్ట్ర సమితి పార్టీ రాజ్యసభ సభ్యులు ఎంపీ కె ఆర్ సురేష్ రెడ్డి నిధుల నుండి 1,50,000 నూతన బోర్ కు మంజూరు కాగా అందుకు సంబంధించి నూతన పోరుకు గురువారం శంకుస్థాపన చేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాటు పలువురు మాజీ సర్పంచులు ఎంపిటీసీలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రం పరిశీలన...

**- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల జూలై 03 (వుదయం ప్రతినిధి): రాయికల్ మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు గురువారం రాయికల్ మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి సేవలు ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రోజుకు ఎన్ని ఓపి లను చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు రోగులకు డైట్ ఫుడ్ అందించాలి పాలు ఇడ్లీ బ్రెడ్ ఫ్రూట్స్ పోషక ఆహార పదార్థాలు అందించాలి ముందస్తు వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు డెంగ్యూ మలేరియా ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ ఎమ్మార్వో నాగార్జున ఎంపీడీవో చిరంజీవి సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధ్యం పగడ్బందీగా నిర్వహించాలి...

- మున్సిపల్ కమిషనర్ రవీందర్
- ఒక మార్పు అభివృద్ధికి మలుపు.





కోరుట్ల జూలై 03 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 100 ప్రణాళికలో భాగంగా గురువారం కోరుట్ల పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా ప్రత్యేక పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని ప్రజలకి తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి అవగాహన కల్పించాలని హెూమ్ కంపోస్టింగ్ 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించాలని వర్షపు నీరు ఆగిన గుంతలని గుర్తించి భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చాలని చెప్పడం జరిగింది పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుధ్య పనులను కమిషనర్ రవీందర్ పరిశీలించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో పాటు మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ ఏఈ అరుణ్ కుమార్ లక్ష్మీ టీపిఎస్ రమ్య ఆర్ఐ క్రాంతి సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అజిత్ రావుల పరామర్శించిన మనోహర్ రెడ్డి



కోరుట్ల జూలై 03 (వుదయం ప్రతినిధి) వేములవాడ నియోజకవర్గ పరిధిలోని భీమారం మండలం మాజీ ఎంపీటీసీ సభ్యులు అజిత్ రావు కాలు ఇటీవల ప్రమాదవశాత్తు ఫ్యాక్చర్ కాగా గురువారం వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఏనుగు మనోహర్ రెడ్డి తో పాటు కిషన్ రెడ్డి ఐత వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10వ తేదీన సాయి రామ దేవాలయంలో గురు వ్యాస పౌర్ణమి వేడుకలు...



కోరుట్ల జూలై 03 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పట్టణంలో గల శ్రీ సాయిరామ దేవాలయంలో తేదీ 10 7 2025 గురువారం గురు వ్యాస పౌర్ణమిని పురస్కరించుకొని తేదీ 3 7 2025 గురువారం నుండి 10 7 2025 గురువారం వరకు దేవాలయంలో శ్రీ సాయి సచ్చరిత్ర సప్తహ పారాయణ మహా యజ్ఞం కార్యక్రమం మహా వైభవంగా ప్రారంభించడం జరిగింది ఇందులో భాగంగా తేదీ 3 7 2025 గురువారం మండపారాధన కలశ స్థాపన హెూమము భక్తులచే పారాయణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు హరితహారం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం దేవాలయంలో చెట్లను నాటే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు భక్తులు అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి కే కాంతరెడ్డి తెలిపారు.

# నూతన బోరు ప్రారంభం...

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల జూలై 03 (వుదయం ప్రతినిధి): ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ తండాలో ప్రభుత్వ నిధుల ద్వారా ఏర్పాటు చేసిన నూతన బోర్ ను గురువారం టెంకాయ కొట్టి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు నేటి సమస్య లేకుండా చూసేందుకే ఈ నూతన బోర్ ను ప్రారంభించడం జరిగిందని కావున ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నీటిని పొదుపుగా వాడుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బోర్ లకు శంకుస్థాపన...

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి జూలై 03 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ 24 వ వార్డు వీరిల మసీద్ వద్ద 17వ వార్డు గోదాం కటిక సంఘం భవనం వద్ద భారత రాష్ట్ర సమితి పార్టీ రాజ్యసభ సభ్యులు ఎంపీ కే ఆర్ సురేష్ రెడ్డి నిధుల నుండి 3 లక్షల రూపాయలు నూతన బోర్లకు మంజూరు కాగా అందుకు సంబంధించి నూతన బోర్ల లకు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి భారతీయుడు కట్టుబడి ఉండాలి...

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల జూలై 03 (వుదయం ప్రతినిధి): రాజ్యాంగ పరిరక్షణ ప్రతి భారతీయ పౌరుడి కర్తవ్యం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన ర్యాలీ నుద్దేశించి ప్రసంగిస్తూ దేశ పౌరులందరికీ సమాన హక్కులు అవకాశాలు బాధ్యతలు కల్పించిందే భారత రాజ్యాంగం అని దేశ స్వాతంత్రం అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పాటైన రాజ్యాంగ రచన కమిటీ ఎన్నో పరిశోధనలు ఇతర దేశాల రాజ్యాంగాలను పరిశీలించిన అనంతరం మన దేశానికి సుపరిపాలన అందిచాలని భారత రాజ్యాంగాన్ని తయారు చేసిందని మన రాజ్యాంగం నేడు ప్రపంచ దేశాలకు స్ఫూర్తి దాయకంగా ఉందన్నారు కానీ నేడు బిజెపి ప్రభుత్వ పాలనలో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని మహాత్మా గాంధీ పేరు వినిపించకుండా ఉండాలని రాజ్యాంగాన్ని మార్చాలని మళ్లీ దేశంలో చతుర్ వర్ణ వ్యవస్థను తీసుకువచ్చి మనువాదాన్ని బలవంతంగా దేశ పౌరులపై రుద్దాలనే ఉద్దేశంతోటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ప్రమాదంలోకి నెట్టిందన్నారు ఈ దేశంలో నివసిస్తున్న ప్రతి పౌరుడు నేడు భారత రాజ్యాంగాన్ని బిజెపి నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దీని కోసం కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ప్రజలందరూ ఏకతాటిపై వచ్చి రాజ్యాంగ పరిరక్షణ కోసం నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను వరుస క్రమంలో నెరవేర్చుకుంటూ వస్తుందని ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్ని గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పడాల్సిందిగా ఈ సందర్భంగా జువ్వడి కృష్ణారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ర్యాలీ ప్రారంభానికి ముందు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు దేశ నివాళులర్పించారు అనంతరం గ్రామంలో ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ నిర్వహించారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అంతడుపుల నర్సయ్య స్థానిక మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి మహిపాల్ నల్ల శ్రీనివాస్ సోమ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ...

**- నెరవేరిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల కల...**
**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల జూలై 03 (వుదయం ప్రతినిధి): మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ప్రొసిడింగ్ పత్రాలను అందజేయడం జరిగింది అందుకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గురువారం భూమి పూజ చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి టెంకాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఎన్ని ఏండ్లుగా ఎదిరి చూస్తున్న వారి కళ నేటితో నెరవేరుతుండంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు ఇందిరమ్మ పోస్టింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగిందని ఇందులో భాగంగా బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటినీ తప్పకుండా నెరవేరుతుందన్నారు ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు.

కావున అర్హులైన ప్రతి ఒక్కరు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం అన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను ఒక్కటి ఒక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడమే కాకుండా అర్హులైన లబ్ధిదారులు అందరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేపట్టిందన్నారు.

కావున అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి కోరారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుడిగా బీసీలకు అవకాశం కల్పించండి...

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కన్వీనర్ గోనే ప్రసాద్



కోరుట్ల జూలై 03 (వుదయం ప్రతినిధి) రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక జనాభా కలిగిన బీసీలు ప్రభుత్వ ఏర్పాట్లు కీలక పాత్ర పోషించారు కానీ పదవుల కే టైం లో మాత్రం వారికి సముచిత స్థానం దక్కడం లేదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కన్వీనర్ గోనే ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు గురువారం కోరుట్ల పట్టణంలో జరిగిన పార్టీ ప్రతినిధుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు ఏళ్ల తరబడి పార్టీ కోసం పనిచేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలతో మామ ఏకమై ఉన్న స్థానిక నాయకులను కాదని బిఆర్ఎస్ నుండి అప్పుడే వచ్చి చేరిన వారికి పదవులు కట్టబెట్టి ప్రాధాన్యమీస్తున్నారని దీంతో జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు గత కొంతకాలంగా జిల్లా డీసీసీ అధ్యక్షుని మారుస్తారన్న ఊహగానాలకు తోడుగా స్థానిక సంస్థలు ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో డిసిసి అధ్యక్షులు నియామకం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుందన్నారు ప్రస్తుత పార్టీ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిసిసి హెూదాలో చురకైన పాత్ర పోషించారని అదే ఉరవడితో డిసిసి అధ్యక్షుడికి చురుకైన పాత్ర పోషించే సత్తా ఉన్న బీసీ సామాజిక వర్గానికి డిసిసి అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని కోరారు ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి అధికారులకు శిక్షణ



లక్షెట్టిపేట, జూలై 03 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బీ ఎల్ ఓ, బీ ఎల్ ఓ ల సూపర్ వైజర్ లకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ... బీ ఎల్ ఓ లు ఓటర్ జాబితా విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్ నమోదు విషయంలో పలు రకాల ఫారం లపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో బీ ఎల్ ఓ లు తీసుకునే జాగ్రత్తలు ప్రజాస్వామ్యం పరిరక్షణలో ఎంతో ప్రభావితం చేస్తాయన్నారు. ప్రతి బీ ఎల్ ఓ తమ పరిధిలోని ఓటర్ జాబితాపై స్పష్టమైన అవగాహనా కలిగి ఉండాలని వివరించారు. అనంతరం బీ ఎల్ ఓ లకు ఎగ్జామ్స్ నిర్వహించి,రోల్ ప్లే లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, మాస్టర్ ట్రైనర్ సంధ్యారాణి డిప్యూటీ తహసీల్దార్ శ్రావణి, బీ ఎల్ ఓ, బీ ఎల్ ఓ సూపర్ వైజర్ లు పాల్గొన్నారు.

# ఎలిగండ్లలో నీటి ఎద్దడి బోర్ డ్రిల్



మరికల్ మండల కేంద్ర పరిధిలోని ఎలిగేండ్ల గ్రామంలో గురువారం గ్రామంలో నీటి ఎద్దడి ఉన్నందుకు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం ఫర్నిక రెడ్డి దిష్టికి గ్రామస్తులు తీసుక వెళ్లడంతో వెంటనే స్పందించి వార్డు నెంబర్ ఒకటిలో దత్తాత్రేయ దేవాలయం దగ్గర అధికారులు వెంటనే స్పందించి బోర్ డ్రిల్ చేశారు చేయడంతో నీటి ఎద్దడి తీరిందని గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అటవీ కార్యాలయాల ఫర్నీచర్ జప్తు



జన్నారం, జూలై 3(వుదయం విలేకరి) జన్నారం డివిజన్ లోని పలు అటవీ కార్యాలయాలలో గల ఫర్నిచర్ ను కోర్టు సిబ్బంది జప్తు చేశారు. మండలంలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన దర్శనాల రాజం 1984 నుంచి దినసరి కూలీగా తాళ్ల పేట ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పనిచేశారు. ఆయనను వివిధ కారణాలతో విధుల నుంచి తొలగించారు.దీనిపై ఆయన కోర్టును ఆశ్రయించడంతో బకాయి జీతాన్ని వడ్డీతో సహా చెల్లించాలని లేబర్ కోర్టు ఆదేశించింది.అయితే ఈ ఆదేశాలను అటవీశాఖ పాటించకపోవడంతో గోదావరిఖని లేబర్ కోర్టు ఆదేశాల మేరకు గురువారం రోజున జన్నారంలోని ఎఫ్డిఓ,దండేపల్లి మండలం తాళ్లపేట కార్యాలయాల ఫర్నిచర్ సామగ్రిని జప్తు చేసి లక్షెట్టిపేట కోర్టుకు తరలించారు.

# వాణిజ్య శాస్త్ర జాతీయ సదస్సు కరపత్రిక ఆవిష్కరించిన కెయు వి సి



హనుమకొండ, జూలై 03 (వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సును సెప్టెంబర్ నెలలో 17, 18 వ తేదీలలో నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి తెలిపారు.రెండు రోజుల జాతీయ సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరిస్తూ కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్.కే ప్రతాపరెడ్డి పింగిలి మహిళా కళాశాలకు అభినందనలు తెలుపుతూ ఈ జాతీయ సదస్సు వాణిజ్య మరియు నిర్వహణ రంగాలలో రూపురేఖలను పునర్నిర్మించడంలో కృత్రిమ మేధాశక్తి యొక్క పాత్ర ఏ విధంగా ఉండబోతుందో తెలుసుకోవడానికి సహకరిస్తుందని తెలిపారు. అదేవిధంగా ఈ సదస్సు ఆర్థిక రంగంలో, మానవ వనరుల నిర్వహణలో మరియు ఆర్థిక నివేదికల విశ్లేషణలో ఏ విధమైన ప్రభావం చూపుతుందో గ్రహించటానికి ఈ సదస్సు నిర్వహించడం జరుగుతుందని సదస్సు కన్వీనర్ మరియు సెక్రటరీ డా. పెండ్యాల రాజిరెడ్డి తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథులుగా, కే యు ,రిజిస్ట్రార్ , ప్రొఫెసర్ రామచంద్రం , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కె రాజేందర్ , కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు ,అకాడమీ కోఆర్డినేటర్ డా. అరుణ వాణిజ్యం శాస్త్ర విభాగం అధిపతి సారంగపాణి, అధ్యాపకులు డా. రాజు, డా. సుమలత, సమత , సురేష్ ,హేమలత కళాశాలలోని వివిధ అధ్యాపకులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి బ్యాంకులు భాగస్వాములవ్వాలి,

**-రుణాల మంజూరీలో బ్యాంకర్ల పాత్ర ఎంతో కీలకం,**
**-వ్యవసాయ రుణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి,**
**-వెనుకబడిన వర్గాల శ్రేయస్సుకు బ్యాంకులు కృషి చేయాలి,**
**-ప్రభుత్వ పథకాలకు బ్యాంకులు పూర్తి సహకారం ఇవ్వాలి,**
**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,**



నాగర్ కర్నూల్ జూలై 03 (వుదయం ప్రతినిధి)గురువారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ విడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన డిసిసి, డి.ఎల్.ఆర్.సి (బ్యాంకర్ల) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం విజన్ కు అనుగుణంగా బ్యాంకులు జిల్లా అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందచేసి వారి ఆర్థికాభ్యున్నతికి తోడ్పాటునందించాలని ఈ విషయంలో బ్యాంకర్ల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రభుత్వాలు అర్హులైన వారికి అనేక సంక్షేమ పథకాల కింద రుణాలను మంజూరు చేస్తున్నాయని వాటిని లబ్ధిదారులకు చేరేలా బ్యాంకర్లు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం మొదలుకొని వారికి రుణాలు అందించే వరకు బ్యాంకర్లు ఎంతో ముఖ్యభూమిక పోషిస్తారని అన్నారు. జిల్లాలో వరి సాగు ఆధారిత జిల్లాగా పేరుగాంచిన విషయం మీ అందరికీ తెలిసిందేనని, ఇందుకు అనుగుణంగా వ్యవసాయ రైతులకు విరివిగా రుణాలను మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రభుత్వ పథకాలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. ఇందిరా మహిళ శక్తి రుణాలు, మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ లను దీంతో పాటు విద్యార్థులకు సంబంధించి వారి ఉన్నత చదువులకు విద్యారుణాలను అత్యధిక సంఖ్యలో మంజూరు చేయాలని ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరాలు చూపకుండా ఉంటే ఎంతో వారికి మంచి భవిష్యత్తును అందించిన వారమవుతామని కలెక్టర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలకు సంబంధించి బ్యాంకర్లకు కేటాయించిన రుణ మంజూరు లక్ష్యాలను వందశాతం పూర్తిచేయాలని జిల్లా రుణాల మంజూరులో జిల్లా ప్రగతి సాధించాలని, పెండింగ్ లక్ష్యాలను కూడా త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. నిజమైన లబ్దిదారులను ఆదుకోవాలని, వారి ఆర్థిక వికాసానికి తోడ్పడాలని బ్యాంకర్లకు సూచించారు. బ్యాంకర్లు లబ్ధిదారులకు సంబంధించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి రుణాలు మంజూరు చేయాలని, తప్పనిసరి పరిస్థితుల్లో వాటిని తిరస్కరించేటప్పుడు కారణాలను దరఖాస్తుదారునికి తెలియచేయాలని పేర్కొన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం, పీఎం సూర్యఘర్, స్టాండ్ ఆఫ్ ఇండియా, పీఎంఈజీపీ, ముద్రా లోన్స్ తదితర పథకాలకు రుణాల మంజూరులో వాటిని కూడా పూర్తిచేయాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజనులు, వెనుకబడిన వర్గాల శ్రేయస్సుకు ప్రభుత్వం మంజూరుచేసిన రుణాలు అందించి తోడ్పాటుకు కృషి చేయాలన్నారు. జూలై 15వ తేదీన నిర్వహించే దిశ సమావేశానికి రుణాల వివరాల పూర్తి సమాచారంతో అందరు బ్యాంక్ అధికారులు హాజరు కావాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్, దేవ సహాయం, నాబార్డ్ డి.డి.యం మనోహర్ రెడ్డి, ఆర్బీఐ ఎల్డిఓ రాములు, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, డిఆర్డివో పిడి చిన్న ఓబులేసు, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని, రాజేశ్వరి, డీఈఓ రమేష్ కుమార్,ఈడి ఎస్సీ కార్పొరేషన్ రామ్లాల్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఖాజా నాజిమ్ అలీ అప్సర్ , జిల్లా మత్స్య శాఖ అధికారిని రజిని జిల్లాలోని వివిధ శాఖల బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పౌర సరఫరాల అధికారికి ఘనంగా వీడ్కోలు



జయశంకర్ భూపాలపల్లి జులై 03(వుదయం ప్రతినిధి)జిల్లా పౌర సరఫరాల అధికారిగా విధులు నిర్వహిస్తూ ప్రశంసనీయ సేవలందించిన శ్రీనాద్ బదిలీపై పెద్దపల్లి జిల్లాకు వెళ్లారు. 2024 ఆగస్టు 22న భూపాలపల్లి జిల్లాకు వచ్చిన ఆయనను పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్ గురువారం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రెవెన్యూశాఖ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఎం రాములు, పౌర సరఫరాల శాఖ కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు, రేషన్ బియ్యం సరఫరా వంటి కీలక అంశాల్లో శ్రీనాద్ అంకితభావంతో పని చేశారని కొనియాడారు. జిల్లాలో ఆయన చేసిన సేవలు గుర్తుండిపోతాయని తెలిపారు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాముకాటు కలకలం.

**-8వ తరగతి విద్యార్థి నవనీత్ కాలుకు రెండు కాట్లు ఉండడంతో కోరుట్ల ఆసుపత్రికి తరలింపు.**
**-కాటేసింది పామా...? విష పురుగా స్పష్టత లేకపోవడంతో అయోమయంలో విద్యార్థులు తల్లిదండ్రులు.**
**-కాటుకు గురైన విద్యార్థికి ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం చేసిన వైద్యులు.**
**-గత ఏడాది పాము కాటుతో ఇద్దరు విద్యార్థులు మృతి.**
**-మరో ముగ్గురు విద్యార్థులకు తప్పిన ప్రమాదం.**





మెట్ పల్లి జూలై 03 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాము కాటు కలకలం సృష్టిస్తుంది తాజాగా ఓ విద్యార్థి కాలుకు రెండు కాట్లు ఉండడం సర్వత్రా ఆందోళనకు గురి చేస్తుంది రాత్రి డిన్నర్ సమయంలో హ్యాండ్ వాష్ చేసుకునేందుకు వెళ్ళిన 8వ తరగతి విద్యార్థి నవనీత్ ను విష పురుగు కాటు వేసింది కాలుకు నుంచి రక్తం కారడంతో వెంటనే టీచర్స్ కు సమాచారం ఇవ్వగా వెంటనే కోరుట్ల లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు కాలుకు రెండు కాట్లు ఉండడంతో పాము కాటు వేసిందా లేక ఏదైనా విష పురుగు కుట్టిందా అనేది స్పష్టత లేదు ప్రస్తుతం ఆ విద్యార్థి ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు డిన్నర్ సమయంలో హ్యాండ్ వాష్ చేసుకునేందుకు వెళ్లినప్పుడు ఏదో కుట్టినట్లు అనిపించిందని వెంటనే టీచర్స్ సమాచారం ఇచ్చానని విద్యార్థి చెబుతున్నారు డాక్టర్ మాత్రం ఏమి కాటు వేసిందో స్పష్టత లేదని గతంలో జరిగిన ఘటనలు దృష్టిలో పెట్టుకొని స్నేక్ బైట్ గా అనుమానిస్తూ చికిత్స అందిస్తున్నామని తెలిపారు గత ఏడాది పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాము కాటుతో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా మరో ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురై కోలుకున్నారు తాజా ఘటనతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు

# డిసిసి అధ్యక్షుడిగా బీసీలకు అవకాశం కల్పించండి.

**-రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కన్వీనర్ గోనే ప్రసాద్**



కోరుట్ల జూలై 03 (వుదయం ప్రతినిధి) రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక జనాభా కలిగిన బీసీలు ప్రభుత్వ ఏర్పాట్లు కీలక పాత్ర పోషించారు కానీ పదవుల కే టైం లో మాత్రం వారికి సముచిత స్థానం దక్కడం లేదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కన్వీనర్ గోనే ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు గురువారం కోరుట్ల పట్టణంలో జరిగిన పార్టీ ప్రతినిధుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు ఏళ్ల తరబడి పార్టీ కోసం పనిచేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలతో మామ ఏకమై ఉన్న స్థానిక నాయకులను కాదని బిఆర్ఎస్ నుండి అప్పుడే వచ్చి చేరిన వారికి పదవులు కట్టబెట్టి ప్రాధాన్యమీస్తున్నారని దీంతో జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు గత కొంతకాలంగా జిల్లా డీసీసీ అధ్యక్షుని మారుస్తారన్న ఊహగానాలకు తోడుగా స్థానిక సంస్థలు ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో డిసిసి అధ్యక్షులు నియామకం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుందన్నారు ప్రస్తుత పార్టీ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిసిసి హోదాలో చురకైన పాత్ర పోషించారని అదే ఉరవడితో డిసిసి అధ్యక్షుడికి చురుకైన పాత్ర పోషించే సత్తా ఉన్న బీసీ సామాజిక వర్గానికి డిసిసి అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని కోరారు ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి నాయకుల బహిరంగ సభను విజయవంతం చేయండి



జయశంకర్ భూపాలపల్లి జులై 03(వుదయం ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నాయకుల కార్యకర్తల బహిరంగ సభను ఆత్మీయ సమ్మేళనం మహాదేవపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కా0 అశోక్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు నేడు (శుక్రవారం) హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనం సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొంటారని తెలిపారు ఈ సభ విజయవంతానికి అంతా సమిష్టిగా కృషి చేయాలి అని మల్లికార్జున ఖర్గే సందేశాన్ని ప్రజలకు చేరవేయాలి అని కోరారు అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సభకు హాజరై సభను విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు.

# ఇండ్లు నిర్మాణంలో వేగం పెంచాలి:

**ఎంపిడిఓ శ్రీనివాస్**



బెల్లంపల్లి, జులై3 (వుదయం ప్రతినిధి)తాండూరు మండలం శుభద్ర కాలనిలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను హౌసింగ్ ఏఈ కావ్య, పంచాయతీ సెక్రెటరీ దివాకర్ తో కలిసి ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఇండ్లు నిర్మాణంలో వేగం పెంచాలని అలాగే ప్రభుత్వం నిబంధన ప్రకారం ఇల్లు నిర్మాణం చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. వర్షాకాలం కావున ఇండ్ల నిర్మాణం తొందరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు బేస్మెంట్ లెవల్ పూర్తి చేసిన వారికి లక్షరూపాయలు నగదు లబ్ధిదారుని ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు.

# ప్రజా సమస్యలపై ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతి



కుత్బుల్లాపూర్, జులై 3,(వుదయం ప్రతినిధి),భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట్ లోని పలు సమస్యలను ఎంపి ఈటల రాజేందర్ తో చర్చించి వారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీ నిధుల కింద కొన్ని పనులను పూర్తి చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా జనరల్ సెక్రెటరీ గిరివర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ రచ్చ చక్రధర్, బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ సచిన్, ట్రెజరర్ శ్రీనాథ్, సెక్రెటరీ బాబు చౌదరి, సురేష్, ఐటీ సెల్ కన్వీనర్ కిషన్, ఎక్స్ సర్వీస్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కావటి రమేష్.



ఖానాపురం జూలై 3 (వుదయం ప్రతినిధి): మండలంలోని రాగంపేట గ్రామంలోని నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కావటి రమేష్ హౌసింగ్ ఏఈ నవీనతో కలిసి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ మండలంలోని రాగంపేట గ్రామపంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారని తెలుపుతూ, పైలెట్ ప్రాజెక్టు గ్రామంలోని 64 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని తెలుపుతూ నేటి వరకు 17 మంది లబ్ధిదారులు మాత్రమే ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలుపుతూ మిగిలిన వారు ఒకటి రెండు రోజుల్లో ఇండ్ల నిర్మాణల పనులు మొదలు పెట్టాలని లేనియెడల వారు స్వచ్ఛందంగా మేము ఇంటిని నిర్మించుకోలేమని గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని లబ్ధిదారులకు హౌసింగ్ ఏఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మాలతి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయల ఎల్ఓసి అందజేత.

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల జూలై 03 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామానికి చెందిన కుస మల్లయ్య అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల దృష్టికి తీసుకెళ్లగా ఇట్టి విషయంపై ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి లక్ష రూపాయల ఎల్ఓసి మంజూరుకు కృషి చేశారు అందుకు సంబంధించిన ఎల్ఓసి ని గురువారం స్థానిక నాయకులతో కలిసి కూస మల్లయ్య కుటుంబ సభ్యులకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యల కారణంగా ఆర్థిక ఇబ్బందుల పాలు కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎల్ఓసి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న బోధన అభ్యర్థులకు 1:3 నిష్పత్తి ప్రకారం వెరిఫికేషన్,

-డిఇఓ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జూలై 03 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న సిఆర్టిలు, పిజి సిఆర్టిలు, పిఈటి బోధన పోస్టులకు 2023 సంవత్సరంలో రాత పరీక్ష ద్వారా మెరిట్ రోస్టర్ ఆధారంగా ఎంపిక చేసిన అభ్యర్థులకు 1:3 నిష్పత్తి ప్రకారం ఈ నెల 4వ తేదీన శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు డీఈఓ రమేష్ కుమార్ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. వెరిఫికేషనకు సర్టిఫికెట్లు తప్పనిసరి సర్టిఫికెట్ల వెరిఫికేషనకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా పదో తరగతి, ఇంటర్మీడియేట్, డిగ్రీ, మాస్టర్ డిగ్రీ(పీజీ), బీఈడీ, ఎంఈడీ, యూజీడీపీఈడీ, బీపీఈడీ, డిప్లొమో సర్టిఫికెట్లు తేవాల్సి ఉంటుందని, లోకల్ స్టేటస్, కుల, ఆదాయ ధృవీకరణ సర్టిఫికెట్లను వెంట తెచ్చుకోవాలి. దివ్యాంగులైతే అందుకు సంబంధించిన సర్టిఫికెట్ తప్పనిసరిగా తేవాలి. గతంలో పనిచేసిన అనుభవం ఉంటే ఎక్స్‌పీరియన్స్, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లతో హాజరుకావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు డీఈఓ కార్యాలయంలో వెరిఫికేషన ఉంటుందని, 1:3 నిష్పత్తి మేరకు అభ్యర్థులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన ఉంటుందని, రోస్టర్ మరియు మెరిట్ లిస్టులో ఉన్న అభ్యర్థుల వివరాలను డీఈవో నాగర్ కర్నూల్ జిల్లా వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ కాలానుగుణ వ్యాధులపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం.

-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్





జగిత్యాల జూలై 03 (వుదయం ప్రతినిధి) టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వల్నరబుల్ పాపులేషన్ గుర్తించి అందరిని టిబి స్క్రీనింగ్ చేసి పాజిటివ్ గా నిర్ధారణ కావడంతో టిబి చికిత్స అందించవలెను గ్రామ పట్టణంలో వివిధ శాఖలు సమన్వయంతో పని చేసి సీజనల్ వ్యాధులను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు గురువారం స్థానిక ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధ్యక్షతన కీటక జనిత సీజనల్ వ్యాధులపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు గత సంవత్సరం సమర్ధవంతంగా సమన్వయంతో పని చేసి డెంగ్యూ ఇతర సీజనల్ వ్యాధులను ఎదుర్కొనడంలో సఫలీకృతమయ్యామని తెలిపారు ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించడంతో పాటు గా ప్రతి రోజు డ్రై డే పాటించాలని కేవలం జ్వరాలనే కాకుండా ఇంటి పరిసరాలలో నీటి నిలువలు ఏమైనా ఉన్నచో వెంటనే తొలగించాలనీ ప్రజలకు అవగాహన కలిగించలని తెలిపారు వారానికి ఒకసారి సర్వే ఫలితాలను క్రోడీకరించి తీసుకోవలసిన చర్యల గురించి నివేదికలు తయారు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు లోతట్టు ప్రాంతాలు వరదల వల్ల ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయే అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి చేపట్టాల్సిన చర్యలు ఈడిడి సమీపంలో ఉన్న గర్భిణులను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు చేర్చి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు గ్రామ సెక్రెటరీలు మున్సిపల్ కమిషనర్ ఫాగింగ్ మిషన్స్ సిద్ధంగా ఉంచుకోవాలని ఏమైన రిపేర్ ఉంటే వెంటనే చేయించాలని ఆదేశించారు వాటర్ లీకేజెస్ గుర్తించడం వాటిని సరి చేయడం వరదల సమయంలో ఏవైనా ప్రాంతాలు ముంపు గురైనట్టేదతే వారిని తరలించడానికి అనుకూలమైన సురక్షిత ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని హైరిస్కు ప్రాంతాలను గుర్తించి వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు ఇప్పటి నుండి ప్రతి సమావేశంలో అధికారులందరూ సీజనల్ వ్యాధులు డెంగు నివారణ చర్య గురించి మాట్లాడుచూ ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు హాస్టల్స్ పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రత గురించి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు జిల్లా వైద్య అధికారి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 296 ఫాగింగ్ మిషన్స్ 336 హ్యాండ్ పంపులు ఉన్నాయని అదే మాదిరిగా ఇప్పటి వరకు 31 వేల ఆయిల్ బాల్స్ తయారు చేయడం జరిగిందని తెలిపారు అన్ని గ్రామాలు పట్టణాలు వాటర్ ట్యాంక్స్ శుభ్రపరచడం క్లోరినేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు నీటి నిల్వల్లో పిచికారి చేయడానికి టీమోపాస్ ఫాగింగ్ చేయడానికి మలాథియాన్ అన్ని గ్రామ పంచాయతీలకు అందించడం జరిగిందని తెలిపారు అన్ని ప్రభుత్వ ఆఫీసులు సంఘ భవనాలు పబ్లిక్ ప్రదేశాలలో నీటిని నీలువలను తొలగించేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేసామాని తెలిపారు అన్ని మండలాలలో వివిధ శాఖలతో సమన్వయంతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్ డాక్టర్ జైపాల్ రెడ్డి వైద్యాధికారులు ఏఎంఓ సత్యనారాయణ డిపిఓ రవీందర్ ఆరోగ్య విద్య బోధకులు భూమేశ్వర్ తరాల శంకర్ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# తిరుపతి గోవిందరాజస్వామి ఆలయం వద్ద భారీ అగ్నిప్రమాదం

## చలువ పందిళ్లకు మంటలు ... రెండు షాపులు దగ్ధం

తిరుపతి జూలై 3 : తిరుపతి గోవిందరాజస్వామి ఆలయం వద్ద పెను ప్రమాదం తప్పింది. ఆలయం సమీపంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. గుడి ముందుభాగంలో ఉన్న ఓ షాపులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి షాప్ మొత్తం విస్తరించడంతో అగ్నికీలలు ఎగసిపడ్డాయి. ఈ క్రమంలో ఆలయం ముందున్న చలువ పందిళ్లకు మంటలు అంటుకున్నాయి. రెండు షాపులు గద్ధమయ్యాయి.భారీగా మంటలు ఎగసి పడటంతో భక్తులు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపుచేశారు. షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు అంటుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

# బిఆర్ఎస్ పార్టీకి సీనియర్ నాయకుడు రాజీనామా.

-భూస కుమారస్వామి.



ఖానాపురం జులై 3 (వుదయం ప్రతినిది): మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భూస కుమారస్వామి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు పార్టీలో కొనసాగిన అని తెలుపుతూ గ్రామంలోని పార్టీ నాయకుల ప్రవర్తన సరిగ్గా లేకపోవడంతో మనస్థాపానికి చెంది స్వచ్ఛందంగా పార్టీకి రాజీనామా చేసినట్లు ఆయన పత్రికా ముఖంగా తెలిపారు.

# వడ్డేపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సమావేశం



నిజాంసాగర్, జూన్ 3 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. బాన్సుఉవాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచనల మేరకు సింగిల్ ఫేజ్ మోటార్ పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించారు. అనంతరం గఆమంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సబ్ కలెక్టర్ పరిశీలించి ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు పోషకాహారం అందించాలన్నారు. వంటశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలం కావడంతో ముఖ్యంగా పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

# సత్తుపల్లి సీఐ గా టి.శ్రీహరి.

## ఎమ్మెల్యే డా మట్టా రాగామయి ను మర్యాదపూర్వక కలిసిన సిఐ



సత్తుపల్లి, ఆర్ సి,జూలై03, (వుదయం) గురువారం ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణ పోలీస్ సీఐ గా టి.శ్రీహరి బాధ్యతలు చేపట్టారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి ను,కాంగ్రెస్ రాష్ట్ర నేత దయానంద్ ను సత్తుపల్లిలోని మట్టా నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ప్రజలకు- ప్రభుత్వానికి వారధిగా సర్వీస్ చేస్తానని శ్రీహరి తెలిపారు.ముందుగా ఎమ్మెల్యే రాగమయి కు సీఐ పూలకుండీలో మొక్క బహుకరించారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



లక్షెట్టిపేట, జులై 03 (వుదయం ప్రతినిధి) : పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల సమీపంలో గల రిటైర్డ్ ఉపాధ్యాయులు ధనలక్ష్మి ఇంట్లో గురువారం ఫ్రిజ్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి వంట గదిలో ఉన్న సామాన్లన్నీ కాలిపోయాయి. వివరాల ప్రకారం ఇంట్లో ఎవరూ లేకపోవడంతో, ఇంట్లో నుండి పొగ రావడంతో సమీప ప్రజలు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ ఐ గోపతి సురేష్ పోలీస్ సిబ్బందితో వెళ్లి ఇంటి తాళాలు పగలగొట్టి మంటలు ఆర్పడంతోపాటు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ సిబ్బందివచ్చి మంటలు ఆర్పారు. విషయం తెలుసుకున్న ఇంటి యజమాని అశ్విన్ వచ్చేసరికి మంటలు ఆర్పేశారు.

# నేనే సిఎంగా కొనసాగుతా

నాయకత్వం మార్పుపై ఊహాగానాలను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య బుధవారం నాడు మరో సారి తోసిపుచ్చారు. ఐదేళ్ల పాటు పూర్తి పదవికాలం తాను సిఎంగా కొనసాగుతానని స్పష్టం చేశారు. మీకు ఏమైనా సందేహం ఉందా అని మీడియాను నిలదీశారు. కాగా, తనకు మరో గత్యంతరం లేదని, తాను ఆయనకు మద్దతు ఇవ్వాలని, హైకమాండ్ నిర్ణయమే తనకు శిరోధార్యం అని డిప్యూటీ సిఎం డికె శివకుమార్ అన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి పదవిని డికె శివకుమార్ కు ఇవ్వాలని పార్టీ శాసనసభ్యులు, ఆయన మద్దతు దారుల డిమాండ్ నేపథ్యంలో ఇద్దరు అగ్రనాయకులు ఈ విధమైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నాయకత్వం మార్పుపై కొద్దికాలంగా కొనసాగుతున్న రాజకీయ ఊహాగానాలకు ముగింపు పలికేందుకే సిద్దరామయ్య ఈ ప్రకటన చేశారని భావిస్తున్నారు. కర్ణాటకలో నాయకత్వం మారబోవడం లేదని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రణదీప్ సుర్జేవాలా మంగళవారం స్పష్టమైన ప్రకటన చేసిన తర్వాత కూడా ఈ ప్రకటన వెలువడడం విశేషం.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కార్యవర్గం



జగిత్యాల జూలై 03 (వుదయం ప్రతినిధి) ఇటీవల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో టిడబ్ల్యూజేఎఫ్ మహాసభ నిర్వహించుకుని జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఇందులో భాగంగా గురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఈ సందర్భంగా అధ్యక్షులు సంజీవరాజు కార్యదర్శి మెన్నేని రవీందర్రావు లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు పుష్పగుచ్చానీ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా జగిత్యాల పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకాలను మంజూరు చేయాలని కోరాగా దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు అనంతరం యూనియన్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో జిల్లా నూతన కార్యవర్గం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రేణిగుంట శ్రీనివాస్ ఉపాధ్యక్షులు రాగం రమేష్ ఉత్తం మహేష్ కాసం శ్రీనివాస్ రెడ్డి కోశాధికర్ మెన్నేని శ్రీనివాస్ రావు సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు కార్యవర్గ సభ్యులు మాకు రాజలింగం గుగ్గిల సత్యనారాయణ ములకల రాజేష్ వేముల కృష్ణకుమార్ ఎండి ఆజం కడలి మోహన్ రావు గోపని నరేందర్ రావు అట్లా నగేష్ కొప్పుల శ్రీధర్ సభ్యులు గంగాధర్ శ్రీదర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ కార్యకర్త తుండ్ల రాజు మృతి కుటుంబాన్ని పరామర్శించిన స్థానిక నేతలు



పెద్దపల్లి జిల్లా: జులై ,3(వుదయం) ప్రతి నిది: కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో చురుకుగా పనిచేసిన కార్యకర్త తుండ్ల రాజు అకాలమృతిపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సంఘీభావం తెలిపేందుకు పార్టీ నేతలు సందర్శించారు. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య రాజు నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తుండ్ల రాజు మృతితో పార్టీకి నష్టం వాటిల్లిందని, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ మాదాస్ సతీష్, ఏఎంసి వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, పార్టీ కార్యకర్తలు ఓకే గౌడ్, తాంద్ర సురేష్, ఎనగంటి రవి, పొట్యాల మొండయ్య, అంకుష్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజు చేసిన సేవలు మరువలేనివని, పార్టీ ప్రతి కార్యకర్తకు ఆయన ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని నేతలు ఆకాంక్షించారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.

-జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీ.
-రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర.
-రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం.
-కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల జూలై 03 (వుదయం ప్రతినిధి) రాజ్యాంగ పరిరక్షణ ప్రతి భారతీయ కర్తవ్యం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు అన్నారు మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో సిరిపూర్ గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రతిజ్ఞ చేయించి సిరిపూర్ గ్రామంలో స్థానిక నాయకులతో గ్రామ ప్రజలతో కలిసి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పౌరులందరికీ సమాన హక్కులు అవకాశాలు బాధ్యతలు కల్పించింది భారత రాజ్యాంగమని దేశ స్వాతంత్ర్యం అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడిన రాజ్యాంగ రక్షణ కమిటీ ఎన్నో పరిశోధనలు ఇతర దేశాల రాజ్యాంగాలను పరిశీలించిన అనంతరం మన దేశానికి సుపరిపాలన అందించాలని భారత రాజ్యాంగాన్ని తయారు చేసిందని మన రాజ్యాంగం నేడు ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు కానీ నేడు బిజెపి ప్రభుత్వ పాలనలో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని మహాత్మా గాంధీ పేరు వినిపించకుండా ఉండాలని రాజ్యాంగాన్ని మార్చాలని మళ్లీ దేశంలో చతుర్ వర్ణ వ్యవస్థను తీసుకువచ్చి మనువాదాన్ని బలవంతంగా దేశ పౌరులపై వృద్దాలని ఉద్దేశంతోటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ప్రమాదంలోకి నెట్టిది అన్నారు ఈ దేశంలో నివసిస్తున్న ప్రతిపరుడు నేడు భారత రాజ్యాంగాన్ని బిజెపి నుండి కావలసిన అవసరం ఎంతైనా ఉందని దీనికోసం కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ప్రజలందరూ ఏకతాటిపై వచ్చి రాజ్యాంగ పరిరక్షణ కోసం నడుము బిగించాల్సిన అవసరం ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను వరుస క్రమంలో నెరవేర్చుకుంటూ వస్తుందని ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పడాల్సిందిగా ఈ సందర్భంగా జువ్వాడ కృష్ణారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సిరిపూర్ గ్రామంలో పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్మ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనగడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయన్నారు ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ 200 రూపాయల వరకు ఉచిత విద్యుత్ ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం రైతు రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు కావున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించాలన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తో పాటు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అంతడుపుల నర్సయ్య స్థానిక మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి మహిపాల్ నల్ల శ్రీనివాస్ సోమ నాగార్జున కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు సిరిపూర్ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు